Test Booklet No.
परीक्षा पुस्तिका संख्या

This Booklet contains **24** printed pages.
इस पुस्तिका में **24** मुद्रित पृष्ठ हैं ।

# MAK-23-I

**PAPER I / प्रश्न-पत्र I**
**PART IV & V / भाग IV & V**
**Telugu Language Supplement**
**तेलुगु भाषा परिशिष्ट**

Test Booklet Code
परीक्षा पुस्तिका कोड

**C**

**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए ।**
**Read carefully the Instructions on the Back Cover (Page 23 & 24) of this Test Booklet.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 23 व 24) पर दिए गए निर्देशों को ध्यान से पढ़ें ।**

**For instructions in Telugu see Page 2 of this booklet. / तेलुगु में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें ।**

## *INSTRUCTIONS FOR CANDIDATES*

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part IV (Language I) **OR** Part V (Language II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Parts I, II, III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part IV and Part V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Blue/Black Ball Point Pen only** for writing particulars on this page/marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **C**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **two** Parts, IV and V consisting of **60** Objective Type Questions, and each carries 1 mark :
   Part IV : Language I – (Telugu) *(Q. Nos. 91 – 120)*
   Part V : Language II – (Telugu) *(Q. Nos. 121 – 150)*
7. Part IV contains 30 questions for Language I and Part V contains 30 questions for Language II. In this Test Booklet, only questions pertaining to Telugu language have been given. **In case the language(s) you have opted for as Language I and/or Language II is a language other than Telugu, please ask for a Supplement (Language) Test Booklet of C Code that contains questions on that language. The languages being answered must tally with the languages opted for in your Application Form. No change in languages is allowed.**
8. **Candidates are required to attempt questions in Language II (Part V) in a language other than the one chosen as Language I (Part IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

## *परीक्षार्थियों के लिए निर्देश*

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो **या** तो भाग IV (भाषा I) **या** भाग V (भाषा II) **तेलुगु** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं** ।
2. परीक्षार्थी भाग I, II, III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से ।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग IV व भाग V के अन्तर्गत दिए गए हैं । भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं ।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर पत्र पर निशान लगाने के लिए **केवल नीले/काले बॉल पॉइंट पेन** का प्रयोग करें ।
5. इस भाषा पुस्तिका का **कोड C** है । यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का कोड, उत्तर पत्र के **पृष्ठ-2** एवं मुख्य प्रश्न पुस्तिका पर छपे कोड से मिलता है । अगर यह भिन्न हो तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं, तथा प्रत्येक 1 अंक का है :
   भाग IV : भाषा I – (तेलुगु) *(प्रश्न सं. 91 – 120)*
   भाग V : भाषा II – (तेलुगु) *(प्रश्न सं. 121 – 150)*
7. भाग IV में भाषा I के लिए 30 प्रश्न और भाग V में भाषा II के लिए 30 प्रश्न दिए गए हैं । इस परीक्षा पुस्तिका में केवल तेलुगु भाषा से सम्बन्धित प्रश्न दिए गए हैं । **यदि भाषा I और/या भाषा II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगु के अलावा है/हैं, तो कृपया C कोड वाली उस भाषा वाली परिशिष्ट (भाषा) परीक्षा पुस्तिका माँग लीजिए । जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए । भाषाओं का परिवर्तन अनुमन्य नहीं है ।**
8. **परीक्षार्थी भाषा II (भाग V) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा I (भाग IV) में चुनी गई भाषा से भिन्न हो ।**
9. रफ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें ।
10. सभी उत्तर केवल OMR उत्तर पत्र पर ही अंकित करें । अपने उत्तर ध्यानपूर्वक अंकित करें । उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है ।

Name of the Candidate (in Capital Letters) : ____________________
परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) :
Roll Number (अनुक्रमांक) : in figures (अंकों में) ____________________
: in words (शब्दों में) ____________________
Centre of Examination (in Capital Letters) : ____________________
परीक्षा केन्द्र (बड़े अक्षरों में) :
Candidate's Signature : ____________ Invigilator's Signature : ____________
परीक्षार्थी के हस्ताक्षर : निरीक्षक के हस्ताक्षर :
Facsimile signature stamp of Centre Superintendent ____________________

ఈ చిన్న పుస్తకములో 24 ముద్రిత పుటలు కలవు.

# MAK-23-I

పరీక్ష పుస్తక కోడ్

**C**

## ప్రశ్న పత్రం I
## భాగము IV మరియు V
## తెలుగు భాషా సప్లిమెంట్

**మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరవమని చెప్పే వరకు తెరవవద్దు.**
**ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (పేజీ 23 మరియు 24) లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.**
**పరీక్షార్థులకు సూచనలు :**

1. ఈ చిన్నపుస్తకం ప్రధాన పరీక్ష పుస్తకానికి అనుబంధం. ఇది భాగము IV (భాష I) **లేక** భాగము V (భాష II) తెలుగులో రాయదల్చుకున్న విద్యార్థులకు **రెండింటికి కాదు.**
2. పరీక్షార్థి భాగము I, II మరియు III లకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకమునుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషలో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం **నీలం/నలుపురంగు గల బాల్ పాయింటు** పెన్నును మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక కోడ్ **C**. జవాబు పత్రాలలో సైడ్-**2** పేజీలో కూడా ఈ కోడ్, ఉన్నదో లేదో సరిచూడండి మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్నపత్రాలను, జవాబు పత్రాలను మార్పు చేయించు కొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (ఆబ్జెక్టివ్ టైప్) **60** ప్రశ్నలున్నాయి. ప్రతిప్రశ్నకు **1** మార్కు కేటాయించడమైనది :

   భాగం IV : భాషా I – (తెలుగు) *(ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)*

   భాగం V : భాషా II – (తెలుగు) *(ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)*
7. భాగం IV భాషా I లో 30 ప్రశ్నలు మరియు భాగంV భాషా II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగుభాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. **మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కాకా వేరొకటయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల C కోడ్ పరీక్ష పుస్తక సప్లిమెంట్‌ము (భాషా) కొరకు అడిగితీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి. భాషలలో మార్పు అనుమతించబడదు.**
8. **పరీక్షార్థి భాషా II (భాగము V) లోని ప్రశ్నలును (భాగము IV లో) ఎంపిక చేసుకొన్న భాష I (భాషా IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.**
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు OMR జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి క్రమ సంఖ్య : (అంకెలలో) ____________________

: (అక్షరాలలో) ____________________

పరీక్షా కేంద్రం పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) : ____________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) : ____________

Facsimile signature stamp of
Centre Superintendent ____________________

పరీక్షార్థి **తెలుగును భాష – I** గా ఎంపిక చేసుకొని ఉన్నట్లయితేవారు మాత్రమే ఈ భాగములోని ప్రశ్నలకు సమాధానములు వ్రాయవలెను.

# భాగము IV
## భాష I
## తెలుగు

**సూచన :** *ఈ క్రింది ఇవ్వబడిన వ్యాసభాగమును చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు 91 నుండి 99 వరకు సరియైన సమాధానాలు రాయండి.*

రాష్ట్రకూట వంశం చాల ప్రాచీనమైంది. 6వ శతాబ్దం నుండి ఈ వంశపు రాజులు దక్షిణ హిందూ దేశంలో పెక్కుచోట్ల చిన్నచిన్న సంస్థానాల్ని స్థాపించి పాలించారు. బాదామి చాళుకులక్కులకు వీరు సామంతులై వారికి రాజ్యపాలనలో తోడ్పడ్డారు. చాళుక్యులకు అరిగాపులు (కప్పం చెల్లించేవారు) అయిన రాష్ట్రకూట సామంత కుటుంబాల్లో కెల్ల ఇప్పటి మహారాష్ట్ర రాజ్యాంతర్గతమైన ఎల్లోరా ప్రాంత దేశాన్ని పాలించిన వంశం ప్రధానమైంది. ఈ వంశం వారు చాళుక్య రాజకుటుంబంతో సంబంధ బాంధవ్యాలు నెరపుతూ బలపడ్డారు. తుదకు దంతిదుర్గుని ఆధిపత్యం కింద బాదామి చాళుక్య రాజుల్లో కడపటి వాడైన రెండవ కీర్తివర్మను కూలదోసి అతని రాజ్యలక్ష్మిని చేపట్టారు. ఈ దంతిదుర్గుడు ఇంద్రరాజు కుమారుడు, కక్కరాజు మనుమడు. ఇతనిని దంతివర్మ అని కూడ అంటారు. ఇతనికి "ఖడ్గావలోక, వైరమేఘ" అనే బిరుదులున్నాయి. కీర్తివర్మను తొలగించి బాదామి రాజ్యాన్ని ఆక్రమించుకొన్న పిమ్మట ఇతడు ప్రభుత్వం చేసిన కాలం అల్పమే. 758వ సంవత్సరంలో ఇతడు యుద్ధంలో చనిపోయినట్లు తెలుస్తోంది. కాని, ఇతడు అద్వితీయ బలపరాక్రమ సంపన్నుడు కావటంవల్ల ఈ రెండు మూడేండ్ల లోనే కాంచీ, కళింగ, కోసల, శ్రీశైల, మాళవ, లాట, టంక, సింధుదేశాల్ని' జయించి కీర్తి గడించాడు. ఇతనికి దిగ్విజయ యాత్రలందు వే(లే)ములవాడ చాళుక్య వంశానికి మూలపురుషుడైన వినయాదిత్య యుద్ధమల్లుడు తోడ్పడినట్లు తెలుస్తోంది.

దంతిదుర్గుని మరణానంతరం అతని పినతండ్రి అయిన మొదటి కృష్ణభూపాలుడు రాజ్యాధిపతి అయ్యాడు. 'అకాలవర్షుడు' అని ఇతని బిరుదనామం. ఇతని తర్వాత ప్రభుత్వం చేసిన కృష్ణనామధారులైన ఇతని సంతతి రాజులంతా ఈ బిరుదును ధరించటం వల్ల ఇతన్ని 'మొదటి అకాలవర్షుడు' అని చెబుతారు. పద్నాలుగేళ్ళు (758-72) రాజ్యపాలన చేశాడు. ఇతని కాలంలో జరిగిన ముఖ్యమైన చరిత్రాంశాలు మూడు ఉన్నాయి. అవి : (1) విప్లవకారులతో పోరాటం. దంతిదుర్గుని మరణానంతరం చాళుక్య వంశజుడైన రాహప్ప రాజ్యానికి వచ్చారు. అతను పృథివీవల్లభ, రాజాధిరాజ, పరమేశ్వర, పరమభట్టారక' ఇత్యాది నిజకుల క్రమాగత బిరుదుల్ని వరించాడు. సమ్రాట్పద చిహ్నమైన పాళీధ్వజాన్ని నెలకొల్పి, దేశంలో చాలాభాగాన్ని ఆక్రమించుకొని, స్వతంత్రుడై రాజ్యం చేయసాగాడు. ఎనిమిదేండ్ల కాలం అతనితో కృష్ణరాజు హోరాహోరిగా పోరాడి, రాష్ట్రకూటుల రాచరికాన్ని పునరుద్ధరించాడు. (2) 768లో గంగవాడిని జయించి వశపరచుకొన్నాడు. పాశ్చాత్య గాంగవంశజుడైన శ్రీపురుషుడు ఓడి, రాష్ట్రకూటులకు సామంతుడయ్యాడు. (3) వేంగీదండయాత్ర. ఈ దండయాత్ర 769వ సంవత్సరానికి ముందు నడచింది. పూర్వచాళుక్య రాజైన మొదటి విజయాదిత్యుడు రాహప్పకు తోడ్పడి ఉండవచ్చు. ఆ కారణంచేత కృష్ణరాజు వేంగీదేశంపై దండయాత్రకు పంపి ఉండవచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు. అది వాస్తవమే కావచ్చు.

యువరాజు ఇమ్మడి గోవిందవల్లభుని నాయకత్వం కింద దండయాత్ర విజయవంతమైంది. తూర్పు చాళుక్యరాజు తన కోశ, బల, రాష్ట్రాలను సమర్పించి సంధి చేసికొన్నాడట.

మొదటి అకాలవర్ష కృష్ణరాజు చనిపోయిన తర్వాత అతని పుత్రుడు రెండవ ప్రభూతవర్ష లేక సువర్ణ వర్ష గోవిందరాజు సింహాసనాన్ని అధిష్టించాడు. అతడు ఎనిమిదేండ్లు ప్రభుత్వం చేశాడు. కాని ఇతని తమ్ముడైన ధ్రువరాజు 780 ప్రాంతంలో ఇతనిని తొలగదోసి రాజ్యాన్ని ఆక్రమించుకొన్నాడు. ధ్రువుడు చాల పరాక్రమశాలి కావటంచేత దక్షిణ హిందూస్థానాన్నే గాక, ఉత్తరదేశాన్ని సయితం జయించి ఆ దేశపాలకుల్ని తనకు అరిగా పులుగ చేసికొన్నాడు. ముఖ్యంగ ఇతని వేంగిదేశ విజయం పేర్కొనదగింది. వేంగి కళింగాల్ని ఏలుచుండిన పూర్వచాళుక్య నాల్మడి విష్ణువర్ధన భూపాలుడు విజగీషులను ఎదిర్చి పోరాడజాలక తన కుమార్తె శీలమహాదేవిని ధ్రువరాజుకు ఇచ్చి పెళ్లిచేసి, సంధిచేసుకొన్నాడు. ధ్రువరాజు నిరుపమ, కలివల్లభ, శ్రీవల్లభ, ధారావర్ష ఇత్యాది బిరుదుల్ని పొంది, 792 పర్యంతం పన్నెండేండ్లు మహాదర్పంతో సామ్రాజ్యాన్ని పరిపాలించి దివంగతుడయ్యాడు. ధ్రువుని అనంతరం అతని పుత్రులలో ఒక్కడైన తృతీయ గోవిందరాజు సామ్రాజ్యాధిపత్యం వహించి, 814 వరకు ప్రజాపాలనం చేశాడు. ఇతనికి ప్రభూతవర్ష, జగత్తుంగ, శ్రీవల్లభ. జనవల్లభ, కీర్తినారాయణ, త్రిభువన ధవళ ఇత్యాది బిరుదనామాలు కలవు. ఇతడు యుద్ధప్రియుడు. ఇతని రాజ్యకాలమంతా యుద్ధాలతో సరిపోయింది. పల్లవ, పాశ్చాత్య, గాంగ, పూర్వ చాళుక్యాది దాక్షిణాత్య రాజులే కాక గూర్జర, ప్రతీహార, పాలాది ఔత్తరాహ రాజుల్ని సయితం పరాభూతుల్ని చేసి, తన ఆజ్ఞాబద్ధులను చేసికొన్నాడు. ఇతని శత్రువుల్లో పూర్వచాళుక్యులు అగ్రగణ్యులు. వారితో సుదీర్ఘకాలం యుద్ధంచేసి వారి దేశంలో చాల భాగాన్ని ఆక్రమించుకొన్నప్పటికీ, వారి రాజు నరేంద్ర మృగరాజు విజయాదిత్యుడు రాష్ట్రకూటులకు తలొగ్గలేదు. కాని, అతని తమ్ముడైన భీమసలికి స్వార్థపరుడై అతన్ని ఆశ్రయించగా, గోవిందరాజు వేంగిరాజ్యాన్ని అతనికి ఇచ్చి, పట్టాభిషిక్తుని చేశాడు.

ముమ్మడి గోవిందరాజు మరణానంతరం తరుణ వయస్కుడైన అతని పుత్రుడు 'మొదటి అమోఘవర్షుడు' చక్రవర్తి అయ్యాడు. ఇది అతని బిరుదమే కాని పేరు కాదు. అతని పేరు శర్వుడు కావచ్చు. నృపతుంగ, రట్టమార్తాండ, అతిశయ ధవళ, వీరనారాయణ అనే బిరుదులు మరికొన్ని శాసనాలలోను, వాఙ్మయంలోను కన్పిస్తున్నాయి. క్రీ.శ. 880 దాక అరవై ఆరేళ్ళ కాలం ఇతడు రాజ్యం చేశాడు. సుదీర్ఘ కాలం ప్రజాపాలనం చేసిన భారతీయ రాజుల్లో ఇతడొక్కడు. పసితనంలోనే అమోఘవర్షుడు రాజ్యానికి అభిషిక్తుడు కావటం వల్ల, స్వయంగ పరిపాలన చేసేశక్తి లేకపోవటం వల్ల ఇతని పినతండ్రి ఇంద్రుని కుమారుడైన కరక సువర్ణ వరుడు ఇతని పక్షాన రాజ్యకార్యాన్ని నిర్వహించాడు. కావున ప్రభుత్వానికి పాలన పాటవం కొంత సడలడం వల్ల సామంతులు స్వతంత్రులు కావడానికి ప్రయత్నించి తిరుగుబాటు చేశారు. ఈ కారణం వల్ల రాష్ట్రకూట సామ్రాజ్యంలో సంక్షోభం కలిగి, యుద్ధం సర్వత్ర సామాన్యమయింది. ఆమోఘవర్షుని ధిక్కరించి స్వతంత్రులగుటకు తలపెట్టిన వారిలో పూర్వచాళుక్యులు అగ్రగణ్యులు. ఇతని రాజ్య కాలంలో వేంగీ దేశాన్ని మూడుతరాల రాజులు ఏలారు. వీరిలో మొదటివాడు నరేంద్రమృగరాజ బిరుదాంకితుడైన ఇమ్మడి విజయాదిత్యుడు. ముమ్మడి గోవిందరాజు మరణానంతరం ఇతడు విజృంభించి భీమసలికిని

పారద్రోలి, వేంగీదేశాన్ని సంపూర్ణంగా తన ఏలుబడిలోకి తెచ్చుకొన్నాడు. రాష్ట్రకూట రాజ్యసంరక్షకుడైన కరక సువర్ణ వర్షుడు తన సోదరి శీలమహాదేవిని నరేంద్రమృగరాజ పుత్రుడైన పంచమ విష్ణువర్ధనునకు ఇచ్చి పెళ్ళి చేసి, సంధి చేసికొన్నాడు. తరువాత క్రీ.శ. 848లో పంచమ విష్ణువర్ధనుని రాజ్యాంతం వరకు ఉభయ రాజ్యాల మధ్య శాంతి వర్ధిల్లింది. తరువాత పంచమ విష్ణువర్ధనుడు, శీలమహాదేవుల తనయుడైన గుణగాంక ముమ్మడి విజయాదిత్యుడు పూర్వచాళుక్య సింహాసనాన్ని అధిష్టించాడు. ఇతడు రాష్ట్రకూటులపై కత్తి దూసి వారి రాష్ట్రంలో కొంతభాగం ఆక్రమించుకొన్నాడు. కావున అమోఘవర్షుడు పూర్వచాళుక్యులపై యుద్ధం ప్రకటించి దండెత్తి పోవలసి వచ్చింది. ఆ యుద్ధంలో గుణగాంక విజయాదిత్యుడు పరాజయం పొందటంవల్ల అమోఘవర్షునికి లోబడి, అతనికి అరిగావు కావడానికి సమ్మతించారు. అది మొదలు అమోఘవర్షుని అంత్యకాలం వరకు వారి పరస్పర సంబంధాల్లో మార్పులేక శాంతంగ నడిచింది. గుణగ విజయాదిత్యుడు అమోఘవర్షునికి యుద్ధాలలో తోడ్పడుతూ అతనికి విధేయుడయ్యాడు. ఒకప్పుడు గంగవాడి ప్రభువైన ఎరయ నీతి మార్గుడు రాష్ట్రకూటులను ధిక్కరించి స్వతంత్రుడు కావడానికి ప్రయత్నం చేశాడు. పరిసర దేశాల్ని ఏలుతున్న సామంతరాజులు అనేకులు అతనితో ఏకీభవించారు. వారిని అణగగొట్టి వారిపై మరల తన అధికారాన్ని నెలకొల్పడానికి అమోఘవర్షుడు బంకెయ సల్లకేతనుడనే సేనాధిపతిని ప్రచండ సైన్యంతో గంగవాడి మీద దండయాత్రకు పంపాడు. బంకెయ శత్రువుల్ని అనేక స్థలాల్లో జయించాడు. శత్రువులకు తలప్రాణం తోకకు వచ్చింది. కాని అంతలోనే రాజధాని పరిసర ప్రాంతాలు గొప్ప ఉపద్రవం రేగటం వల్ల అమోఘర్షుడు బంకెయను 'సైన్యాన్ని మరల్చుకొని రమ్మ'ని ఆజ్ఞాపత్రం పంపాడు. బంకెయ తిరిగి రావడం వల్ల అతని సామంతరాజులకు ఎట్టి మేలు చేకూరలేదు. అమోఘవర్షుడు బంకెయ స్థానంలో గుణగ విజయాదిత్యుని నియమించి గంగవాడిపై దండయాత్రను సాగించాడు. చక్రవర్తి ఆజ్ఞానుసారం గుణగ విజయాదిత్యుడు దండయాత్రకు వస్తున్నాడని విని అతని సామంతుల్లో ఒక్కడైన నోలంబవాడి ప్రభువు, నోలంబాధిరాజ బిరుదాంకితుడైన మంగిరాజు అతని మార్గాన్ని అరికట్టాడు. అప్పుడు ఉభయపక్షాలమధ్య జరిగిన ఘోరయుద్ధంలో మంగి చనిపోయాడు. గుణగ విజయాదిత్యుడు సైన్యాన్ని నడుపుకొని గంగవాడిని ప్రవేశించి గంగకూటాన్ని ఆశ్రయించి ఉన్న గంగన్న పాలుని యుద్ధంలో ఓడించి, అతన్ని చక్రవర్తితో సంధికి ఒడబరచాడు. అమోఘవర్షుడు దూరదృష్టిగల రాజ్యతంత్ర మర్మజ్ఞుడు. కావున అతడు నీతిమార్గుని రాజ్యాన్ని మరల అతనికి ఇచ్చివేయటమే గాక అతని కుమారుడైన ప్రథమ బూతుగనికి తన కూతురగు అబ్బలబ్బెను ఇచ్చి పెళ్ళిచేశాడు. అలా పడమటి గాంగ, రాష్ట్రకూటవంశాలకు సంబంధ బాంధవ్యాలను ఏర్పరచి, వారి మైత్రిని చిరస్థాయి కావించాడు. అది మొదలు ఆ రెండు వంశాల వారును చివరి వరకు సౌహార్దంతో కలసి ఉండేవారు.

గుణగ విజయాదిత్యుడు గంగవాడిలో ఉండగా బంకెయ నల్లకేతనుడు దండుతో లాట దేశానికి పోయి, అచ్చట స్వతంత్రులవలె దొరతనం చేస్తున్న కరక సువర్ణవర్షుని సంతతి వారైన దాయాదుల్ని తన ప్రతాపాగ్నిలో కాల్చివేశాడు. అదే తరుణమనుకొని రాష్ట్రకూట సామ్రాజ్యానికి చెందిన లాట, మాళవదేశాలను జయించే ఉద్దేశంతో దండు వెడలి వచ్చిన కాన్యకుబ్జ (కన్నోజ) అధిపతిని, ప్రతీహార మిహిరభోజుని ఓడించి పారదోలాడు.

**91.** 'వైరమేఘు' బిరుదు ఎవరిది?

(1) కీర్తివర్మ.
(2) వినయాదిత్య యుద్ధమల్లుడు.
(3) మొదటి కృష్ణ భూపాలుడు.
(4) దంతి దుర్గుడు.

**92.** ఈ క్రింది వాటిలో రాహప్పకు గల బిరుదు.

(1) శ్రీ వల్లభ
(2) పృధివీ వల్లభ.
(3) రట్ట మార్తాండ
(4) కలి వల్లభ.

**93.** ధృవ రాజు పుత్రుడు.

(1) మొదటి అకాల వర్షుడు.
(2) మొదటి కృష్ణ భూపాలుడు
(3) రాహప్ప
(4) తృతీయ గోవిందరాజు

**94.** లాట దేశానికి దండుతో వెడలినది.

(1) బంకెయి నల్ల కేతుడు.
(2) అమోఘ వర్షుడు.
(3) కరక సువర్ణ వర్షుడు.
(4) గుణగ విజయాదిత్యుడు.

**95.** వేంగీదేశాన్ని పూర్తిగా తన ఏలుబడిలోకి తెచ్చుకున్న రాజు

(1) పంచమ విష్ణు వర్ధనుడు.
(2) మమ్మడి విజయాదిత్యుడు
(3) ఆమోఘ వర్షుడు
(4) ఇమ్మడి విజయాదిత్యుడు.

**96.** ధృవరాజుకు తన కుమార్తెను ఇచ్చిందెవరు

(1) అకాలవర్ష కృష్ణరాజు.
(2) గోవిందరాజు.
(3) శ్రీపురుషుడు.
(4) నాల్మడి విష్ణువర్ధనుడు.

**97.** సువర్ణ వర్ష గోవిందరాజు ఎన్నేండ్లు పాలన చేశాడు.

(1) ఎనిమిదేండ్లు
(2) పద్నాలుగేళ్ళు
(3) అరవై ఆరేళ్లు
(4) పన్నెండేళ్లు

**98.** గంగవాడి ప్రభువు

(1) గుణగ విజయాదిత్యుడు.
(2) బంకెయనల్లకేతుడు
(3) ఆమోఘువర్షుడు
(4) ఎఱ్ర నీతి మార్గుడు.

**99.** రాష్ట్రకూట రాజ్య సంరక్షకుడు.

(1) నరేంద్ర మృగరాజు.
(2) పంచమ విష్ణు వర్ధనుడు.
(3) గుణగ విజయాదిత్యుడు
(4) కర్షక సువర్ణ వర్షుడు.

**సూచన :** *ఈ క్రింది ఇవ్వబడిన పద్యభాగమును చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు 100 నుండి 105 వరకు సరియైన సమాధానాలు రాయండి.*

కని డెందంబునఁ దల్లడం బడర దీర్ఘ శ్వాస వైవర్ణ్యముల్
దనుకం దాల్మి చలింప విస్మయపరీత స్వాంతుఁడై శోకబా
ష్పనిరుద్ధాకులలోచనుం డగుచు మూర్ఛల్ పైకొనం గొంతసే
పు నరేంద్రోత్తముఁ డుండెఁ జిత్రమున రూపుంబోలెఁదానచ్చటన్

**100.** 'నరేంద్రోత్తముడు' ఏ సంధి?

(1) గుణ సంధి

(2) సవర్ణ దీర్ఘ సంధి

(3) అత్వ సంధి

(4) వృద్ధి సంధి

**101.** ఈ పద్యంలోని అలంకారము ఏది?

(1) వక్రోక్తి, ఉపమ.

(2) స్వభావోక్తి, రూపకం

(3) వినోక్తి, ఉపమ

(4) స్వభావోక్తి, ఉపమ.

**102.** 'తాల్మి అనగా'

(1) ఓర్పు

(2) కోపం

(3) ఆశ్చర్యం

(4) అసహనం

**103.** పద్యంలోని ఛందస్సు ఏది?

(1) శార్దూలం

(2) ఉత్పల మాల

(3) మత్తకోకిల

(4) మత్తేభం.

**104.** 'దనుకం'లోని గణమేమిటి?

(1) మగణము

(2) సగణము

(3) రగణము

(4) భగణము

**105.** పద్యంలోని యతి ఏయే అక్షరాలకు చెల్లుతుంది?

(1) 1-13 అక్షరాలు

(2) 1-10 అక్షరాలు

(3) 1-11 అక్షరాలు.

(4) 1-14 అక్షరాలు

**సూచనలు :** *కింది వాటిలో అత్యంత సరైన సమాధానాల్ని ఎంపిక చేసుకొని జవాబును గుర్తించండి (ప్ర. 106 నుంచి 120 వరకు).*

**106.** మూడవ తరగతి గదిలో ఉపాధ్యాయురాలు విద్యార్థులకు కొత్త పదజాలాన్ని చూపుతుంది. పదజాలాన్ని చెప్పటానికి ఈ క్రింది వాటిలో ఏది ప్రభావశీల మార్గం?

(1) ఉపాధ్యాయురాలు పిల్లలకు ఆ పదాలకు ఉన్న నిర్దిష్ట నిర్వచనాన్ని ఇవ్వటం

(2) ఉపాధ్యాయురాలు విద్యార్థులకు ఆ పదం వాడబడిన సందర్భంలో వుండే అర్థాన్ని వివరించడం

(3) ఉపాధ్యాయురాలు అర్థాన్ని బోర్డు మీద రాసి విద్యార్థులను దాన్ని కంఠస్థం చేయమని చెప్పటం.

(4) ఉపాధ్యాయురాలు పిల్లలకు ఆ పదాల వ్యతిరేక అర్థాలను చెప్పి, వాటి అర్థాలను వాళ్ళ భాషలో చెప్పటం

**107.** భాషను నేర్చుకోవటం అనేది దీనికి సంబంధించిన విషయం

(1) క్రమానికి

(2) ఉత్పాదనకు

(3) నైపుణ్యానికి

(4) సముపార్జనకు

**108.** ఉదాహరణతో జత కలిసే ఎత్తుగడను ఎన్నుకోండి

*"నేను ఉపయోగించే భాష సరైనదేనా అనే విషయం తెలుసుకునేందుకు నేను భాష మీద దృష్టి పెడతాను."*

(1) సవరించటం

(2) స్వయం-పర్యవేక్షణ

(3) ట్రాన్స్ లాంగ్వేజింగ్

(4) బట్టీ పట్టటం

**109.** రెండవ తరగతిలో విద్యార్థులు "Head and shoulders, knees and toes" అనే పాట పాడతారు. ఆ పాట పాడేటప్పుడు, వాళ్ళు సరిగ్గా తమ శరీరాంగాలను ముట్టుకుంటారు.

ఈ సందర్భంలో ఉపాధ్యాయురాలు ఉపయోగించే పద్ధతి :

(1) భావప్రసార భాషా బోధన

(2) పూర్తి స్థాయి భౌతిక ప్రతి స్పందన

(3) వరణం (Eclectic)

(4) ఆడియోలింగ్వల్

**110.** పఠనా మార్గాలు :

A. ఊహించి చెప్పటం

B. ఊహించే వైఖరి

C. సందర్భం నుంచి అర్థాన్ని తీసివేయటం

D. తీవ్రపఠనం

E. వాచక నిర్వహణను గుర్తించటం

పాఠకులు ఏమి చేస్తారు ?

i. రాసే విధానాన్ని బట్టి రచయితలు ఎలా అనుభూతి చెందారో నిర్దేశిస్తారు.

ii. పరిచయం లేని నైపుణ్య అర్థాలను తెలుసుకునేందుకు వాళ్ళ వాచక భాగాలను ఉపయోగించుకుంటారు.

iii. శీర్షికలు, పరిచయ పదాలు మొదలయిన వాటిని చూసి వాచకంలో సమాచారం ఎలా నిర్మించబడిందో చూస్తారు.

iv. ఒక వాచకంలో భాష ఎలా ఉపయోగించబడిందనే విషయం మీద వాళ్ళు దృష్టిపెడతారు.

v. శీర్షికలు, బొమ్మలు చూసి ఆలోచన దేనికి సంబంధించినది అనే విషయాన్ని వాళ్ళకు వాళ్ళు చెప్పుకుంటారు.

ఈ పైన వున్న పఠన మార్గాలను, పాఠకులు ఏమి చేస్తారు అనే వాటితో జత చేయండి :

(1) A-i, B-iv, C-v, D-ii, E-iii

(2) A-ii, B-i, C-iii, D-iv, E-v

(3) A-iv, B-iii, C-ii, D-i, E-v

(4) A-v, B-i, C-ii, D-iv, E-iii

**111.** క్రిందటి యూనిట్ లో ఇవ్వబడిన పదసంపదకు సంబంధించిన ఐదు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేందుకు విద్యార్థులు బృందాలుగా ఏర్పడి పని చేస్తారు. ఆ తరువాత వేరే బృందంతో తమ ప్రశ్నలు మార్చుకుని సమాధానాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తారు. ఇది దీనికి ఉదాహరణ –

(1) ఫీడ్ బ్యాక్

(2) పఠన అంచనా

(3) సమవుజ్జీ అంచనా

(4) స్వీయ అంచనా

**112.** టీచర్ ఒక కార్డు మీద ఒక పదాన్నో, పదబంధాన్నో రాసి నాకిస్తే నాకు చాలా సంతోషం. ఆ తరువాత ఆ పదాన్ని తరగతి గదిలోని విద్యార్థులు గుర్తించేందుకు నేను నా మంచి చూపాలి.

ఈ క్రింద ఇవ్వబడిన వాటిలో అభ్యాసకుల ప్రాధాన్యతలను కామెంట్స్ ను గుర్తించండి

(1) ఒక విషయాన్ని గురించి విన్నప్పుడు నేను భాషను బాగా గుర్తుపెట్టుకుంటాను.

(2) కార్డు మీద ఉన్న పద బంధాన్ని బట్టి పట్టినప్పుడు నేను భాషను బాగా గుర్తుపెట్టుకుంటాను

(3) నేను కైనీస్తటికల్ గా నిమగ్నమైనపుడు భాషను బాగా గుర్తుపెట్టుకుంటాను

(4) ఒక విషయాన్ని చూసినప్పుడు నేను భాషను బాగా గుర్తుపెట్టుకుంటాను.

**113.** *నిర్దేశిత వాక్యం (A) :* పాఠశాలలో చేరే విద్యార్థులందరూ తమ వయసుకు తగిన భాషను ఉపయోగించే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు.

*హేతువు (R) :* భాష, సాంస్కృతి విభిన్నతల వల్ల వాళ్ళ తమ సామర్థ్యాన్ని ప్రదర్శించలేరు.

కింది ప్రకటనలలో చదవండి మరియు సరైన ఎంపికను ఎంచుకోండి :

(1) (A) మరియు (R) సరైనవి, (A) కి (R) సరైన వివరణ కాదు.

(2) (A) సరైనది, (R) సరైనది కాదు.

(3) (A) సరైనది కాదు, (R ) సరైనది.

(4) (A) మరియు (R) సరైనవి, (A) కి (R) సరైన వివరణ.

**114.** మంజిత్ అనే 5వ తరగతి విద్యార్థి తన ఉపాధ్యాయురాలితో, తన స్నేహితులతో, రెండు సంవత్సరాల పాపతో అనేక విధాలుగా మాట్లాడుతాడు. దానర్థం మంజిత్ కు సామాజిక సందర్భాలలో భాషను ఎలా వాడాలో మంజిత్‌కు తెలుసునని. భాషకు సంబంధించిన ఈ లక్షణాన్ని ఏమంటారు.

(1) అర్థ పరిగమ శాస్త్రం (Semantics)

(2) సాంకేతపద శాస్త్రం (Pragmatics)

(3) భాషణక్రియ (Act of speech)

(4) స్వాభావికవాదులు (Naturalist)

**115.** ఒక తల్లి తన బిడ్డ కొన్ని సార్లు తన రక్త సంబంధీకులుగా, పెద్దవాళ్ళు కానీ అన్నప్పుడు వినని కొన్ని పదాలను అనటాన్ని గమనిస్తుంది. పిల్లలు భాషను తమ కుటుంబాలు వాళ్ళను అనుసరించటం ద్వారా, తమ చుట్టూ ఉన్న పరిసరాలను అనుసరించటం ద్వారా భాషను నేర్చుకుంటారని తల్లి నమ్మటం వల్ల తన బిడ్డ చేసిన పని ఆమెను గందరగోళంలో పడేస్తుంది. ఆమె నమ్మకంతో ప్రతిధ్వనించేది –

(1) ప్రవర్తనావాదం

(2) నిర్మాణవాదం

(3) బహుళ భాషావాదం

(4) స్థానికవాదం

**116.** ఒక విద్యార్థి తన నియత అధ్యయన సూచనలు, ఆ తరువాత విద్యాత్మక అంశాలకు పునాదిగా ఉండే విషయాలు నేర్చుకోవటం మొదలు పెట్టకముందే అభివృద్ధి చెందే నైపుణ్య సముచ్చయం :

(1) ఉద్భవించబోయే పాఠ్యప్రణాళిక

(2) ఉద్భవించబోయే ధర్మాలు (properties)

(3) ఉద్భవించబోయే అక్షరాస్యత

(4) ఉద్భవించబోయే పరిష్కారం (Emergent solution)

**117.** ఒక అమ్మమ్మ ఇంట్లో పిల్లల కోసం పుస్తకాల నుండి కథలు చదివి వినిపించటం అంటే ఇష్టపడుతుంది. తద్వారా ఆమె పిల్లలకు పుస్తకాలను, కొత్త ఆలోచనలను పరిచయం చేస్తుంది. పిల్లలు చురుకుగా ఆ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ టెక్నిక్ ను ఏమంటారు?

(1) భాగస్వామ్య పఠనం

(2) డయలాజిక్ పఠనం (Dialogic reading)

(3) బాహ్య పఠనం (Aloud reading)

(4) నమూనా పఠనం

**118.** అక్షరాలు, ధ్వనులు లాంటి ప్రాథమిక అంశాలతో మొదలయ్యే బోధన పఠనం పద్ధతి మరియు విద్యార్థులకు ధ్వనులు చదవడానికి ముందు పదాలుగా కలపవచ్చుననే విషయాన్ని చెప్పే పద్ధతి-

(1) క్రింద నుంచి పైకి పద్ధతి

(2) పూర్తి భాషా పద్ధతి

(3) నిర్మాణవాద పద్ధతి

(4) పైనుంచి క్రిందకు పద్ధతి

**119.** నిర్దేశిత వాక్యం (A) :

ధ్వని ద్వారా పలికే పద్ధతి (phonetic spelling) ని ఉపయోగించటం వల్ల స్పెల్లింగ్ ను ఖచ్చితంగా తెలుసుకునే సామర్థ్యాన్ని కుంటుపర్చుతుంది.

హేతువు (R) :

పిల్లలు సంప్రదాయకంగా ఉన్న స్పెల్లింగ్ ను కాక తమ స్వంత స్పెల్లింగ్ ను కనిపెట్టి వాడినప్పుడు అది ఎలా స్పెల్లింగ్ ను ఖచ్చితంగా నేర్చుకోవాలి అనేవాళ్ళ సామర్థ్యాన్నికుంటుపర్చదు.

కింది ప్రకటనలలో చదవండి మరియు సరైన ఎంపికను ఎంచుకోండి :

(1) (A) మరియు (R) సరైనవి, (A) కి (R) సరైన వివరణ కాదు.

(2) (A) సరైనది, (R) తప్పు.

(3) (A) సరైనది కాదు, (R) సరైనది.

(4) (A) మరియు (R) సరైనవి, (A) కి (R) సరైన వివరణ.

**120.** కొత్త భాషను నేర్చుకుంటున్నప్పుడు చాలా మంది పిల్లలకు మాట్లాడేటప్పుడు ఆ భాషకున్న ప్రత్యేక ఉచ్చారణ సూత్రాల వల్ల ఆత్మవిశ్వాసం ఉండదు. ఈ సమస్యను అధిగమించటానికి ఒక మార్గం

(1) తరగతిగదిలో అవసరమయ్యే మౌఖిక సంపర్కంలాంటి క్రీడలుగా ఉండే అభ్యాసాలు చేయటం

(2) ప్రత్యేక భాషణ చికిత్స (speech therapy) ఇప్పించటం,డ్రిల్సు చేయటం కొనసాగించటం

(3) తప్పులు దొర్లినప్పుడే సరిదిద్దటం

(4) పిల్లలు తరగతి గదిలో బిగ్గరగా చదవడం

పరీక్షార్థి **తెలుగును భాష – II** గా ఎంపిక చేసుకొని ఉన్నట్లయితేవారు మాత్రమే ఈ భాగములోని ప్రశ్నలకు సమాధానములు వ్రాయవలెను.

# భాగము V

# భాష II

# తెలుగు

**సూచనలు :** *క్రింది అంశాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు (121 నుంచి 128 వరకు) సరైన సమాధానాలను రాయండి.*

సాధారణంగా కవులకూ రచయితలకూ తమ రచనలద్వారా కీర్తి ప్రతిష్టలు వస్తాయి. మనుచరిత్రము ద్వారా ఆంధ్ర కవితాపితామహుడు అల్లసాని పెద్దనామాత్యునికి ఎనలేని కీర్తి లభించింది. కానీ, వారి రచనల గురించి పామరజనానికి తెలియకపోయినా అత్యంత ప్రసిద్ధిని పొందిన వారు మహాకవి కాళిదాసు మరియు తెనాలి రామకృష్ణుఁడు.

కాళిదాసు మహాకవి రచించిన కావ్యాలన్నీ సంస్కృతంలోనే ఉండటబట్టి ఈ కాలంలో అవి సంస్కృతపండితులకి మాత్రమే అర్థమౌతాయి. పామరులకి కాళిదాసు రచించిన కుమారసంభవం, మేఘసందేశం, రఘువంశం, అభిజ్ఞానశాకుంతలం మొదలైన మహాకావ్యాలు అవగతం కాకపోయినా, తను కూర్చున్న కొమ్మను నరుక్కున్న వెఱ్ఱి గొల్లడిగా, మంత్రి కుతంత్రం వల్ల రాజకుమర్తెని పెళ్ళి చేసుకొని, ఆమె ప్రోద్బలంవల్ల కాళికాదేవి కటాక్షం సంపాదించి మహాకవిగా ఆవిర్భవించటం వగైరా కథలన్నీ యావద్భారతదేశంలో బహుళ ప్రచారాలు. అదే విధంగా తెలుగునాట మన తెనాలి రామకృష్ణుడి రచనలేమిటో, ఆయన ఎంతటి వాడో అసంఖ్యాకులకి, తరతరాలుగా ఆయన వికటకవిగా హాస్యకథానాయకుడిగా సుపరిచితుడు.

ఫక్కుమని నవ్వు వచ్చేటంతటి ఆంధ్రుల అభిమాన హాస్యరస చక్రవర్తి తెనాలి రామలింగడు. 'వికటకవి' అనే బిరుదు కేవలం హాస్య కథలవల్ల ఏర్పడినదికాదు. 'వికటకవి' అనే మాటను ఎటునుంచి చదివినా ఒక్కలాగే ఉంటుంది. అదొక శబ్ద చమత్కారం. కాగా అలంకారికులు "వికటత్వం ఉదారతా" అన్నారు. కవితా మహితమైన కావ్యాంగాలు అన్నింటా ఉదారతను నిర్వహించగలిగిన కవీశ్వరుణ్ణి వికటకవి అనాలి. కథనంలో, భావంలో, భాషలో, కూర్పులో అన్నింటా ఉదారత కనిపించే ప్రౌఢప్రబంధం "పాండురంగ మాహాత్మ్యము" క్షేత్రకావ్య శాఖలో మరొక అనర్ఘరత్నం. సంస్కృత కవులలో మురారి (అనర్ఘరాఘవ నాటకర్త), తెలుగు కవులలో రామకృష్ణుడు ప్రశస్త వాగ్విలక్షణులు. వీరి ఊహలు పయనించే దారులు గానీ, వీరి చేతికి అందివచ్చే పదాల తీరు గానీ చాలా విలక్షణంగా ఉంటాయి." అన్నారు ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారు (పద్య కవితా పరిచయ-1, పుట 381-382).

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు రామకృష్ణుని పాండురంగ మాహాత్మ్యము గురించి ఇలా అన్నారు. "ప్రౌఢ శైలీ నిర్మాణ నైపుణ్యముచేత కైలాస శిఖరము వంటిది. భాషలో తరువాతి కవులకు ప్రౌఢీసంపాదన కితని రచన యొరవడి".

అయితే, ఈ విదూషకుడూ, "పాండురంగ మాహాత్మ్యం" మొదలైన కావ్యాలను రచించిన రామకృష్ణకవీ, వేరు వేరు వ్యక్తులు అని ఒక వాదన

ఉంది. కాదు ఒకరే అన్నవారూ ఉన్నారు. ఏది ఏమయితేనేమి, కవిత్వం దగ్గఱ కొచ్చేసరికి, తెలుగు పండితులకీ తెలుగు భాషావేత్తలకి మాత్రమే తెనాలి రామకృష్ణునియొక్క ఉద్దండ పాండిత్యమూ, భాషా ప్రౌఢిమా, పదగుంఫనమూ, భావగంభీర్యమూ, వగైరాలు తెలిసివస్తాయి. గ్రంథరచన దగ్గఱ కొచ్చేసరికి ఆయన వికటకవిత్వతత్త్వం మాయమౌతుంది. ఆయన వ్రాసిన పాండురంగ మాహాత్యం తెలుగు పంచమహా కావ్యాల్లో ఒకటిగా పండితులచే ఏకగ్రీవంగా పరిగణించ బడుతోంది.

అల్లసాని వారి "మనుచరిత్రము", నంది తిమ్మన "పారిజాతాపహరణము". శ్రీకృష్ణదేవరాయ విరచితమైన "ఆముక్తమాల్యద", తెనాలి రామకృష్ణుని "పాండురంగ మాహాత్మ్యము", రామరాజభూషణుని "వసుచరిత్రము" అనబడే ఐదు గ్రంథాల్నీ తెలుగులో పంచమహాకావ్యాలుగా పండితులు నిర్ధారించారు. ఈ ఐదు గ్రంథాల్నీ క్షుణ్ణంగా పారాయణం చేసి అర్థం చేసుకొంటే తెలుగు భాష సంపూర్ణంగా వచ్చేస్తుంది అని పెద్దలు అంటారు. "పారిజాతాపహరణం" స్థానంలో శ్రీనాథుని "శృంగార నైషథం" పంచమహాకావ్యాలలో ఒకటిగా చెప్పబడింది. కానీ, శ్రీనాథుని 'శృంగార నైషథం' శ్రీహర్షుని సంస్కృత 'నైషథా'నికి అనువాదమే కాబట్టి దానిని తెలుగు పంచమహాకావ్యాలలో చేర్చటం అసమంజసం అని పలువురు పండితులు అభిప్రాయపడ్డారు. కవి సార్వభౌముడు శ్రీనాథుడి మీదనున్న అభిమానంతో శృంగార నైషథాన్ని పంచ మహాకావ్యాలలో చేర్చారు అనే వాదన ఉంది.

తెనాలి రామకృష్ణుడిగా ప్రసిద్ధికెక్కిన ఈ మహాకవి యొక్క అసలు పేరు గార్లపాటి రామలింగయ్య. క్రీ.శ. 1495-1590 మధ్యకాలంలో జీవించి ఉండవచ్చునని తెనాలి రామకృష్ణకవి మీద అద్భుతమైన పరిశోధనా గ్రంథం వ్రాసిన శ్రీ ముత్తేవి రవీంద్రనాథ్ గారు అభిప్రాయపడుతున్నారు.

(చూ : తెనాలి రామకృష్ణ కవి - శాస్త్రీయ పరిశీలన' పుట 494, పీకాక్ బుక్స్, హైదరాబాద్). ఊరు తెనాలి. గుంటూరు జిల్లా, తెనాలి సమీపంలోని గార్లపాడు వీరి పూర్వీకుల నివాసం. ఎప్పుడో వచ్చితెనాలిలో స్థిరపడ్డారు. ప్రథమశాఖ నియోగి. కౌండిన్యస గోత్రుడు. ఇతన్ని కన్న ధన్యజీవులు: తల్లి లక్కమాంబ, తండ్రి రామయ్య.

రామలింగడు తొలిదశలో శైవుడు. గురువు పాలగుమ్మి ఏలేశ్వరుడు. అతిపిన్న వయసులోనే సంస్కృతాంధ్ర కావ్యాలూ, నాటకాలూ చదివి, అలంకారాలూ, వ్యాకరణం, ఛందస్సు, ఆశుకవిత్వంలో నిష్ణాతుడయ్యాడు. అప్పట్లోనే "అతనికి "కుమారభారతి" అనే బిరుదు కూడా వుండేది. శివకవిగా "ఉద్భటారాధ్య చరిత్రము" అనే శైవకావ్యాన్ని వ్రాశాడు. శైవాచార పరంపరలో ఆచార్యత్రయము, సిద్ధ త్రయము, పండితత్రయముగా ప్రసిద్ధి చెందిన వీర శైవులలోని ఆరాధ్యత్రయంలోని ప్రథముడు ఉద్భటారాధ్యుడు (మిగతా ఇరువురు కోటిపల్యారాధ్యుడు మరియు వేమనారాధ్యుడు.) ఉద్భటారాధ్య చరిత్రము గ్రంథాన్ని రామలింగడు ఊర దేచయ్యకి అంకితమిచ్చాడు. ఊర దేచయ్య కొండవీటి దుర్గపాలకుడయిన నాదెండ్ల గోపమంత్రి వద్ద రాజకార్య నిర్వాహకునిగా పనిచేసేవాడు, బ్రతుకుతెరువుకోసం, రాజాదరణ సంపాదించడానికి తెనాలి నుండి ముందుగా కొండవీటి ఆస్థానానికి, అక్కడినుంచి. హంపీలోని రాయలవారి భువనవిజయానికీ చేరుకున్న రామలింగకవి, వైఖాసన

సాంప్రదాయ వైష్ణవమతావలంబియై, రామకృష్ణుఁడిగా అవతరించాడు. అతనికి వైష్ణవ దీక్షనొసగిన గురువు శ్రీ భట్టరు చిక్కాచార్యులవారు. అక్కడ "కందర్పకేతు విలాసం" "హరిలీలా విలాసం" "పాండురంగ విజయము" అనే కావ్యాలు వ్రాశాడు అని ప్రతీతి. కానీ ఈ మూడు గ్రంథాములు మనకు ఇంతవరకు దొఱకలేదు.

ఈ మహాకవి రచనలుగా చెప్పబడుతున్న మూడు గ్రంథాలు మాత్రమే ఇప్పుడు లభ్యమౌతున్నవి. అవి 1) ఉద్భటారాధ్య చరిత్రము, 2) పాండురంగ మాహాత్మ్యము, 3) ఘటికాచల మాహాత్మ్యము. అయితే ఉద్భటారాధ్య చరిత్ర రామకృష్ణుడి రచన కాదు, అనంతర కాలంలో జరిగిన కూట సృష్టి అని ఆచార్య బేతవోలు రామబ్రహ్మంగారు ఆధారలతోసహా వారి "వ్యాస సంపుటి"లో సంపుటీకరించారు. ప్రౌఢకవిగా రామకృష్ణుడు "పాండురంగ మాహాత్యం" అనే బృహత్కావ్యాన్నీ, అవసానదశలో "శ్రీ ఘటికాచల మాహత్మ్యము" అనే మహాకావ్యాన్ని రచించాడు. ఈ చివరి గ్రంథానికి అవతారిక వ్రాయకుండానే అంటే దాన్ని ఎవరికీ అంకిత మివ్వకుండానే 95 ఏళ్ళ సుదీర్ఘ - జీవన యానం తరువాత, పరమపదసోపానాన్నధిరోహించాడు. రామకృష్ణుడు పాముకాటు వల్ల మరణించాడని. పరిశోధకులు భావిస్తున్నారు. శైవ వైష్ణవ సంప్రదాయాలు రెండింటా ప్రఖ్యాతి గాంచిన ఆయన్ని (నిగమ శర్మోపాఖ్యానంలోలాగానే) తీసుకెళ్ళడానికి పరమశివుని ప్రమధగణాలూ, శ్రీమహావిష్ణువు యొక్క దూతలూ చెరో దివ్యవిమానాన్నీ తీసుకువచ్చి వాదులాడుకొని ఉంటారు!

**121.** "పద్యకవితా పరిచయం" ఎవరి రచన -

(1) బేతవోలు రామబ్రహ్మం

(2) నాదెండ్ల గోపమంత్రి

(3) పాలగుమ్మి ఏలేశ్వరుడు

(4) తెనాలి రామకృష్ణ కవి.

**122.** తెనాలి రామ కృష్ణ కవి - శాస్త్రీయ పరిశీలన అనే పరిశోధన ఎవరిది?

(1) బేతవోలు రామబ్రహ్మం .

(2) ముత్తేవి రవీంద్రనాథ్ .

(3) విశ్వనాధ సత్యనారాయణ

(4) గార్లపాటి రామలింగయ్య

**123.** 'వికటత్యం ఉదారతా' అని నిర్వచించింది -

(1) ఆలంకారికులు

(2) బేతవోలు రామబ్రహ్మం

(3) నాదెండ్ల గోపమంత్రి

(4) విశ్వనాధ సత్యనారాయణ.

**124.** క్షేత్ర కావ్య శాఖకు చెందిన రచన ఏది?

(1) మను చరిత్రము.

(2) వసుచరిత్రము

(3) ఆముక్త మాల్యద

(4) పాండురంగమహాత్యము .

**125.** 'కుమార సంభవం' రాసినవారు -

(1) బేతవోలు రామబ్రహ్మం

(2) కాళిదాసు

(3) మురారి

(4) ముత్తేవి రవీంద్రనాద్

**126.** "అనర్ఘరాఘువం" నాటక కర్త

(1) మురారి

(2) ముత్తేవి రవీంద్రనాథ్

(3) బేతవోలు రామబ్రహ్మం

(4) గార్లపాటి రామలింగయ్య

**127.** 'ఉద్భటారాధ్య చరిత్ర కూట సృష్టి' అని నిరూపించినది

(1) విశ్వనాధ సత్యనారాయణ

(2) ముత్తేవి రవీంద్రనాథ్

(3) నాదెండ్ల గోపమంత్రి

(4) బేతవోలు రామబ్రహ్మం

**128.** ఈ క్రింది వాటిలో శ్రీనాథుడి రచన.

(1) శృంగార నైషధము

(2) వసు చరిత్రము

(3) ఉద్భటారాధ్య చరిత్ర

(4) పారిజాతాపహరణము

**సూచనలు :** *ఈ క్రింది ఇవ్వబడిన వ్యాస భాగాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు (129 నుంచి 135 వరకు) సరైన సమాధానాలను రాయండి.*

కళలో, ప్రత్యేకించి చిత్రకళలో ఎన్నో వాదాలు ఉద్భవించినాయి, పెరిగినాయి, అంతరించినాయి. నేచరిలిజం, క్యూబిజం, ఇంప్రెషనిజం, ఫ్యూచరిజం, సర్రియలిజం, పాయింటలిజం, ఎక్స్‌ప్రెషనిజం, దాదాఇజం, ఈ విధంగా ఎన్నెన్నో ఇజంలు.

అయితే, వీటన్నిటినీ ముఖ్యంగా మూడు 'ఇజం' లలో స్థూలవర్గీకరణ చేయవచ్చు. మిగతా ఇజంలు అన్ని కూడ ఈ మూడు వాదాలలో ఇమిడుంటాయి. ఒకటి వాస్తవవాదం (రియలిజం), రెండు ఆదర్శవాదం (ఐడియలిజం), మూడు కల్పనావాదం, (ఎక్స్‌ప్రెషనిజం). మొదటిది బాహ్యజగత్తులోని దృశ్యరూపాలకు అనుకరణ, రెండవది అవసరమైన మార్పులతో అనుకరణ, మూడవది సంపూర్ణమైన కల్పన.

ఒక పర్వతం ఉంటుంది. దాని ఒక వైపు కొన ఎత్తుగా వుంటుంది. ఆ ఎత్తుగా వున్న కొనవైపే క్రింద ఒక చెట్టునిలచి వుంటుంది. వాస్తవ చిత్రణలో దాన్ని వున్నదున్నట్లు, కనుపడుతూన్నది కనుపడుతూన్నట్టు చిత్రించబడుతుంది. రూపంలోగాని, రంగులో గాని, దృష్టి క్రమంలో (పెర్ స్పెక్టివ్) గాని ఏమాత్రం మార్పు వుండదు. ఇది వాస్తవవాదం.

కుడివైపు కొండ ఎత్తుగా కొనతేలివున్న వైపే చెట్టుకూడ వుంటే దృశ్యంలోని ఎడమవైపు భాగానికి బరువు తక్కువై భారసామ్యాన్ని అంటే బ్యాలెన్సును కోల్పోయి కుడివైపు భాగానికి బరువెక్కు వవుతుంది. ఆదర్శవాదం ప్రకారం చిత్రకారునికి విన్యాసంలో తనకు అనుకూలించిన పరివర్తనలు చేసుకొనే సేచ్ఛవుంటుంది. ఏ విధంగా వున్నదో ఆవిధంగా చిత్రించటం కాక ఏ విధంగావుండాలో ఆ విధంగా చిత్రించటమే ఆదర్శవాదం కుడివైపున్న చెట్టును తీసి తన చిత్రంలో ఎడమవైపు వుంచితే చిత్రంలో భారసామ్యం రమ్యంగా విన్యస్తమవుతుంది. ఇంకా కొండమీది నీడలనూ, కొండరూపాన్నీ ఏవిధంగా మార్చితే బాగుంటుందో ఆవిధంగా మార్చుతాడు తన చిత్రంలో ఆదర్శవాది.

రూపాలను మాత్రమేకాక ప్రకృతిలోని రంగులనుకూడ తన సౌందర్యబోధ ననుసరించి తన చిత్రంలో మార్పులు చేస్తాడు. కొండనీలంగావుండి చెట్టు ఆకుపచ్చగా వుంటే అది కమనీయమైన రంగులకూర్పు కాదు. అందుకని కొండను ధూమ్రవర్ణం (పర్పుల్) లో చిత్రించటమో లేక చెట్ల ఆకులను పసుపురంగులో చిత్రించటమో జరుగు తుంటుంది.

కొన్ని చిత్రాలలో ఎర్రవి చెట్లమొదళ్ళూ ఆకుపచ్చని గుర్రాలూ వుండటం చూచి "ఎర్రని చెట్లమొదళ్ళూ ఆకుపచ్చని గుర్రాలూ వుంటాయా ఎక్కడైనా" అని చాలామంది అడుగుతారు. దానికి సమాధానం "ఆవును, వుంటాయి. ప్రకృతిలో వుండకపోవచ్చు గాని కళలో వుంటాయి. కళలోని ఆదర్శం రసకృతి గాని అనుకృతి కాదు. భోగట్టాను మాత్రమే తెలియ జేయాలనుకొంటే అప్పుడు అనుకృతి అవుతుంది.

ఇక మూడవదైన కల్పనావాద చిత్రణలోని రూపాలు దృశ్యజగత్తుకు ఏ మాత్రమూ సారూప్యాలుకాక పూర్తిగా వైరూప్యాలే (యాబ్ స్ట్రాక్), ఇందులోని కొండలు కొండలుగా గోచరించవు. చెట్లు చెట్లుగా గోచరించవు. అన్నీకూడ రేఖాగణిత రూపాల్నిదాల్చి పరిచిత వస్తువులన్నీకూడ అపరిచిత రూపాలుగా గోచరిస్తవి. ఇందులో చిత్రకారుని కల్పన భూమిమీద నిలపక రెక్కలుకట్టుక ఆకాశంలో మేఘాల కావల, ఇంద్రధనుర్లోకాలను అధిగమించి నైరూప్య జగత్తులో తేలిపోతూంటుంది. నేడు 'ఆధునిక కళ' అనే పేరుతో ప్రఖ్యాత మైన కళంతా ఈ వాదానికి చెందిందే. ఇందులో చిత్రకారుడు బాహ్యమైన దృశ్య జగత్తునివదలి అంతరమైన అదృశ్యజగత్తును అనుసరిస్తాడు. లేనిదాన్ని సృష్టిస్తాడు, వున్నదాన్ని వదలివేస్తాడు. రూప జగత్తును నైరూప్యజగత్తులోకి రూపాంతర పరుస్తాడు. రూపాలు దాదాపు రంగులలోకి మారి అదోక వర్ణసంగీతం ధ్వనిస్తుంది !

వాస్తవవాదిది సారూప్యం (రిప్రెజంటేషన్), ఆదర్శవాదిది వైరూప్యం (డిస్టార్షన్), కల్పనావాదిది నైరూప్యం (యాబ్స్ట్రాక్షన్), వాస్తవవాది వస్తువును చిత్రిస్తాడు, ఆదర్శవాది వస్తువు యొక్క రూపాన్ని చిత్రిస్తాడు, కల్పనావాది వస్తువు యొక్క ప్రేతాత్మను చిత్రిస్తాడు.

ఒక వస్తువును చూడటం వేరు, దాని ఆకారాన్ని చూడటం వేరు. వస్తువునుండి దాని ఆకారాన్ని విడదీసి చూడడమే కళాదృష్టి, ఈ కళాదృష్టే కళాద్రష్టల సృష్టిమూలక చేతన ననుసరించి అసలు వస్తు రూపాన్నుండి అనేక విధాలుగా రూపాంతరం చెందుతుంటుంది.

వాస్తవ వాదం, ఆదర్శవాదం, కల్పనా వాదం ఈ మూడిటినీ వరుసగా గద్యంతోనూ, పద్యంతోనూ, సంగీతం తోనూ పోల్చవచ్చు. నేనొక చోట వ్రాశాను.

Prose is Semantic

Poetry is semi-semantic

Music is non-semantic.

గద్య అర్థప్రధానమైంది; పద్యం సగం అర్థం మాత్రమే గలది; సంగీతానికి అర్థమే లేదు.

గద్య కవిత కాకూడదని లేదు' గాని ప్రధానంగా గద్య భోగట్టా నిస్తూ, అర్థాన్నిస్తూ ఆలోచనా జనకంగా మాత్రమే వుంటుంది. కనుక ఇది వాస్తవవాద చిత్రకళకు సరిపోతుంది.

పద్యం భోగట్టా నిచ్చేదిగా వుండ కూడదని లేదు గాని ప్రధానంగా భావోద్దీపనంగా, ఎక్కువగా 'అర్థాలతో పనిలేకుండా రసానుభూతిని లేపేదిగా వుంటుంది. కనుక ఇది ఆదర్శవాద చిత్రకళలో పోలుతుంది.

ఇక సంగీతం గద్యలోని అర్థాన్నీ, పద్యంలోని సగం అర్థాన్నీ అతిక్రమించి అర్థాల కతీతమైన వాద జగత్తులో విహరిస్తూ శ్రోతల హృదయాల్లో శుద్ధ సంవేదనలను, రస తరంగాలను సృష్టిస్తూంటుంది. ఇది గాత్ర సంగీతాని కంటే జంత్ర సంగీతానికి పరిపూర్ణంగా వర్ణిస్తుంది. కనుక ఇది కల్పనావాద చిత్రకళకు సరిపోతుంది.

**129.** వస్తువు నుండి ఆకారాన్ని విడదీసి చూడటం.

(1) ఫ్యూచరిజం.

(2) నేచురలిజం.

(3) క్యూబిజం.

(4) కళాదృష్టి.

**130.** రూపం, రంగు దృష్టి క్రమంలో మార్పు లేనిది.

(1) పాయింటలిజం

(2) ఇంప్రెషనిజం

(3) నేచరిలజం

(4) వాస్తవ వాదం

**131.** కల్పనా వాదం _______

(1) క్యూబిజం

(2) ఫ్యూచరిజం

(3) ఎక్స్ ప్రెషనిజం

(4) సర్రియలిజం.

**132.** అర్థమే లేనిది

(1) పద్యం

(2) సంగీతం

(3) కళాదృష్టి

(4) గద్యం

**133.** వస్తువు యొక్క ప్రేతాత్మను చిత్రిస్తే _______ .

(1) ఆదర్శవాది

(2) వాస్తవవాది

(3) క్యూబిజం

(4) కల్పనావాది

**134.** వాస్తవిక వాదిది

(1) వైరూప్యం

(2) నైరూప్యం

(3) రూపాంతరం

(4) సారూప్యం

**135.** వస్తువు, రూపాన్ని చిత్రించేవాడు.

(1) వాస్తవవాది

(2) కల్పనావాది

(3) సర్రియలిజం

(4) ఆదర్శవాది

***సూచనలు :*** *కింది వాటిలో అత్యంత సరైన సమాధానాల్ని ఎంపిక చేసుకొని జవాబును గుర్తించండి (ప్ర. 136 నుంచి 150 వరకు).*

**136.** పదాల అర్థాలను అది ఉపయోగించబడిన సందర్భాలను బట్టి అర్థం చేసుకునే పద్ధతిని నొక్కి చెప్పే పఠన అధ్యయన పద్ధతి –

(1) క్రింద నుంచి పైకి పద్ధతి

(2) పూర్తి భాష పద్ధతి

(3) నిర్మాణ పద్ధతి

(4) కమ్యూనికేటివ్ పద్ధతి

137. భాషను గురించి ఆలోచించే, మాట్లాడే సామర్థ్యం ________ .

(1) నిపుణుడయిన వక్త

(2) ఆవిర్భావ అక్షరాస్యత

(3) మెటలింగ్విస్టిక్ సామర్థ్యాలు

(4) ధ్వని సంబంధ స్పృహ

138. ఒక రెండవ తరగతి విద్యార్థి తల్లి తన కూతురు కొన్ని సార్లు తమ రక్త సంబంధీకులు కానీ లేక పెద్దలు కానీ ఎప్పుడూ అన్నప్పుడు వినని అంశాలను చెపుతుందని ఉపాధ్యాయురాలితో అంటుంది. ఇదెలా సాధ్యం ? ఈ ప్రశ్నకు ఈ క్రింది వాటిలో ఏది సరైన సమాధానం?

(1) భాష నేర్చుకునేందుకు మన మెదడు స్వతసిద్ధమైన విధానాన్ని కలిగి ఉంది

(2) ఒక పిల్ల భాష అభివృద్ధికి మనం సహాయపడటం జరిగినప్పుడు భాష నేర్చుకుంటుంది

(3) నిర్మాణవాద పద్ధతి ప్రకారం పిల్లలు కొత్త భాషలను కనుగొంటారు

(4) ఒక పిల్ల పెద్ద లను అనుకరించటం ద్వారా మాత్రమే భాష నేర్చుకుంటుంది

139. ఒక వయోజనుడు, ఒక పిల్లవాడు కలిసి ఒక పుస్తకాన్ని కలసి చూస్తూ, వయోజనుడు ప్రశ్నలు అడుగుతూ సంభాషణని కొనసాగించేందుకు ప్రోత్సహమిస్తూ, పాత్రలు మార్చి పిల్లవాడు ప్రశ్నలు అడిగే వయోజనుడు సమాధానాలు ఇచ్చే ముందస్తు అక్షరాస్యత టెక్నిక్

(1) భాగస్వామ్య పఠనం

(2) డయలాజిక్ పఠనం

(3) కథ చెప్పటం

(4) నమూనా పఠనం

140. ఈ పద్ధతి ద్వారా ఒక ఉపాధ్యాయురాలు అభ్యాసకుల శ్రవణ నైపుణ్యాలను అభివృద్ధి చేయవచ్చు

(1) కేవలం శ్రవణ నైపుణ్యం మీదనే దృష్టి పెట్టి ఇతర భాషా నైపుణ్యాలతో వాటిని జత చేయకపోవటం

(2) అభ్యాసకులకు అనేక రకాల మూలాలను, ప్రజలను విసే అవకాశం కల్పిస్తూ, వాళ్ళను శ్రవణ కార్యకలాపాలలో నిమగ్నం చేయటం

(3) అభ్యాసకులను తమ అభ్యాసంలో విసే అన్ని అంశాలను వినేటట్లు చేయటం

(4) తరగతి గదిలో, బయట నిరంతరం అభ్యాసకులతో మాట్లాడుతూ ఉండటం

141. *నిర్ధేశిత వాక్యం (A) :*
భాషలో ఖచ్చితత్వం అనేది ప్రాధమిక స్థాయిలో అత్యంత కీలకం.
*హేతువు (R) :*
ప్రాధమిక పాఠ్య ప్రణాళికలో వ్యాకరణం అనేది అంతర్భాగం.
కింది ప్రకటనలలో చదవండి మరియు సరైన ఎంపికను ఎంచుకోండి :

(1) (A) మరియు (R) సరైనవి, (A) కి (R) సరైన వివరణ కాదు

(2) (A) సరైనది, (R) సరైనది కాదు

(3) (A) సరైనది కాదు, (R) సరైనది

(4) (A) మరియు (R) సరైనవి, (A) కి (R) సరైన వివరణ

**142.** భాషా స్వభావం గురించిన విధానాలు, నమ్మకాలు, భాషా సముపార్జన స్వభావం, విద్యాశాస్త్రం సెట్టింగ్ కు ఈ రెండింటి అనువర్తితం అనేది ________

(1) విషయం

(2) పద్ధతి

(3) టెక్నిక్

(4) పాఠ్యాంశాలు

**143.** నిష్పాదక మూల్యాంకనం (Formative evaluation) అంటే ________

(1) కొనసాగుతున్న అభివృద్ధి, మెరుగుపడటానికి సంబంధించిన

(2) ముందుగ నిర్దేసించిన లేక అభ్యసన క్రమంలో ఒక ప్రత్యేక దశలో అమలు పర్చేది

(3) మార్పుకు గురి చేయబడనది

(4) బోధన – అభ్యసన క్రమంలో ఏమి జరుగుతోంది

**144.** యువ అభ్యాసకులకు పాఠ్యాంశాల ప్రణాళిక రూపొందించిన సందర్భాలలో ఉపాధ్యాయుడు సంపూర్ణ భౌతిక స్పందన (Total Physical Response method) మీద దృష్టి పెట్టాలని భావించాడు.

అందుకోసం ఉపాధ్యాయుడు ఈ క్రింది వాటిలో దేనిని అనుసరించాలి?

(1) విద్యార్థులు తమ సీట్లలోనే ఉండి చేయగలిగే కార్య కలాపాలు ఇవ్వటం, జంటలుగానూ, బృందాలుగానో పని చేసేటట్లు చూడాలి

(2) తరగతి గదిలో శ్రవణ కార్యకలాపాన్ని తప్పని సరిగా చేర్చాలి

(3) కార్యకలాపాల్ని ప్రక్కన బెట్టి, ప్రోత్సాహపరిచే ప్రశ్నలు, ప్రతిస్పందించే ప్రశ్నలు అడగాలి.

(4) తరగతి గదిలో ఖచ్చితంగా కొన్ని శరీర కార్యకలాపాలను చేర్చాల్సి ఉంటుంది

**145.** ఈ క్రింది వాటిలో ఏ వ్యాకరణ పద్ధతి భాషను నేర్చుకోవటమంటే సూత్రాలను నేర్చుకోవటమనే నమ్మకాన్ని ప్రోత్సహిస్తుంది?

(1) ఆగమన పద్ధతి (Inductive)

(2) భావ ప్రసార

(3) వ్యాకరణ అనువాద

(4) నిగమన పద్ధతి (Deductive)

**146.** ఒక ఉపాధ్యాయుడు 5 వ తరగతి విద్యార్థులకు స్వేచ్ఛాయుతంగా రాసే కార్యకలాపాన్ని ఇవ్వాలని ఆలోచిస్తున్నాడు. ఆ ఉపాధ్యాయుడు ఈ క్రింది వాటిలో దేని మీద ఎక్కువ దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

(1) విషయం యొక్క ధారాళత

(2) ధారాళత మరియు ఖచ్చితత్వం రెండింటి మీద దృష్టి పెట్టాలి

(3) అభ్యాసకుడి చేతిరాత మీద

(4) విషయానికి సంబంధించిన ఖచ్చితత్వం

**147.** పై నుంచి క్రిందకు అంటే అర్థం మొత్తాన్ని పరిగణించటం. “క్రింది నుంచి పైకి” అంటే?

(1) పూర్వ పఠనం మీద దృష్టి పెట్టటం

(2) వాచకం యొక్క పదాల మీద పద బంధాల మీద దృష్టి పెట్టటం

(3) చిన్న సమాధానాల ప్రశ్నల మీద దృష్టి పెట్టటం

(4) వాచకపు సారం మీద, ఆముక్త భావాల మీద దృష్టి పెట్టటం

**148.** ఈ క్రింది వాటిలో ఏది ఒక భాషా ఉపాధ్యాయుడి ప్రధాన బాధ్యత?

(1) బోధనకు అనువయిన విషయాన్ని గుర్తించటం

(2) అభ్యాసకుల్ని విభిన్న తరగతులుగా విభజించటం

(3) అభ్యాసకులను ఆదేశించటం

(4) అభ్యాసకుల భావప్రసారణ అవసరాలు గుర్తించటం

**149.** ఒక విద్యార్థి ఒక పుస్తకం తీసుకుని, దాని కుడి వైపును ఎత్తిపెట్టి, పేజీలు తిప్పుతుంది. ఈ చర్యలన్నీ దీనికి సంబంధించినవి.

(1) ఉద్భవిస్తున్న పాఠ్య ప్రణాళిక

(2) ఉద్భవిస్తున్న ధర్మాలు

(3) ఉద్భవిస్తున్న పరిష్కార నైపుణ్యాలు

(4) ఉద్భవిస్తున్న అక్షరాస్య నైపుణ్యం

**150.** *నిర్దేశిత వాక్యం (A) :* అభ్యాసకులు తమకు జన్యుపరంగా ఉన్న సానుకూలత కారణంగా భాషలను సముపార్జిస్తారు. ఈ విషయంలో పరిసరాల పాత్ర ప్రభావం ఏమీ ఉండదు.

*హేతువు (R) :* భాషా సముపార్జనలో అభ్యాసకుడి కేంద్ర తరగతి గది వాతావరణం అనేది కీలక పాత్ర వహిస్తుంది.

కింది ప్రకటనలలో చదవండి మరియు సరైన ఎంపికను ఎంచుకోండి :

(1) (A) మరియు (R) సరైనవి, (A) కి (R) సరైన వివరణ కాదు.

(2) (A) సరైనది, (R) సరైనది కాదు.

(3) (A) సరైనది కాదు, (R) సరైనది.

(4) (A) మరియు (R) సరైనవి, (A) కి (R) సరైన వివరణ.

# SPACE FOR ROUGH WORK

*కింది సూచనలను జాగ్రత్తగా చదవండి :*

1. వేర్వేరు ప్రశ్నలకు సమాధానమిచ్చే విధానం పరీక్షా పుస్తకంలో వివరించబడింది. వాస్తవానికి ప్రశ్నలకు సమాధానం ఇచ్చే ముందు మీరు జాగ్రత్తగా చదవాలి.
2. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజి-2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే నీలి లేదా నలుపు బాల్‌పెన్నుతో నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.
3. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుటకాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.
4. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోనూ (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా కోడ్‌లో తేడా ఉంటేతప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.
5. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన కోడ్ మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పులేకుండా రాయండి.
6. ఒక యంత్రం OMR జవాబు పత్రంలో కోడెడ్ సమాచారాన్ని చదువుతుంది. అందువల్ల ఎటువంటి సమాచారం అసంపూర్తిగా ఉంచకూడదు మరియు ఇది అడ్మిట్ కార్డులో ఇచ్చిన సమాచారానికి భిన్నంగా ఉండకూడదు.
7. పరిక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొనివెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి **లేదు**.
8. మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ కమ్యూనికేషన్ పరికరాలు (స్విచ్ ఆఫ్ మోడ్‌లో కూడా) మరియు ఇతర నిషేధిత వస్తువులను పరీక్షా మందిరాలు/గదుల్లోకి తీసుకురాకూడదు. ఈ సూచనలను పాటించడంలో విఫలమైతే పరీక్షలో అన్యాయమైన మార్గాలను ఉపయోగించినట్లుగా పరిగణించబడుతుంది మరియు పరీక్ష రద్దుతో సహా అభ్యర్థిపై చర్యలు తీసుకోబడతాయి.
9. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.
10. పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతిలేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటునుండి కదలకూడదు.
11. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది/హాలులో పరీక్షాపర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది. **పరీక్షార్థి తన ఎడమ చేతి బొటన వేలు ముద్రను హాజరీ పత్రములో కేటాయించిన స్థానములో పెట్టవలెను.**
12. ఎలక్ట్రానిక్ /చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.
13. ఎగ్జామినింగ్ సంస్థ విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షాగదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా ప్రర్తించినవారిని శిక్షించు అధికారం ఎగ్జామినింగ్ సంస్థ నియమనిబంధనలకు అనుగుణంగా ఉండును.
14. పరీక్షా పుస్తకం, మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితులలోనూ వేరు చేయకూడదు.
15. **పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతోపాటు ఈ పరీక్షాపుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.**

**READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY :**

1. The manner in which the different questions are to be answered has been explained in the Test Booklet which you should read carefully before actually answering the questions.
2. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with **Blue/Black Ball Point Pen** on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
3. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
4. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
5. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet/Answer Sheet in the Attendance Sheet.
6. A machine will read the coded information in the OMR Answer Sheet. Hence, no information should be left incomplete and it should not be different from the information given in the Admit Card.
7. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the Examination Hall/Room.
8. Mobile phones, wireless communication devices (even in switched off mode) and the other banned items should not be brought in the examination halls/rooms. Failing to comply with this instruction, will be considered as using unfair means in the examination and action will be taken against the candidate including cancellation of examination.
9. Each candidate must show on demand his / her Admit Card to the Invigilator.
10. No candidate, without special permission of the Centre Superintendent or Invigilator, should leave his / her seat.
11. The candidates should not leave the Examination Hall/Room without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where candidate has not signed the Attendance Sheet second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left-hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
12. Use of Electronic/Manual Calculator is prohibited.
13. The candidates are governed by all Rules and Regulations of the Examining Body with regard to their conduct in the Examination Hall/Room. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Examining Body.
14. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
15. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Room/Hall.** ***The candidates are allowed to take away this Test Booklet with them.***

**निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :**

1. जिस प्रकार से विभिन्न प्रश्नों के उत्तर दिए जाने हैं उसका वर्णन परीक्षा पुस्तिका में किया गया है, जिसे आप प्रश्नों का उत्तर देने से पहले ध्यान से पढ़ लें ।
2. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह **नीले/काले बॉल पॉइन्ट पेन** से भरें । एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है ।
3. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ । परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें ।
4. परीक्षा पुस्तिका एवं उत्तर पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर पत्र के कोड या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी ।
5. परीक्षा पुस्तिका/उत्तर पत्र में दिए गए परीक्षा पुस्तिका कोड व संख्या को परीक्षार्थी सही तरीके से उपस्थिति-पत्र में लिखें ।
6. OMR उत्तर पत्र में कोडित जानकारी को एक मशीन पढ़ेगी । इसलिए कोई भी सूचना अधूरी न छोड़ें और यह प्रवेश पत्र में दी गई सूचना से भिन्न नहीं होनी चाहिए ।
7. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश पत्र के सिवाय किसी प्रकार की पाठ्य सामग्री, मुद्रित या हस्तलिखित, काग़ज़ की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है ।
8. मोबाइल फोन, बेतार संचार युक्तियाँ (स्विच ऑफ अवस्था में भी) और अन्य प्रतिबंधित वस्तुएँ परीक्षा हॉल/कक्ष में नहीं लाई जानी चाहिए । इस सूचना का पालन न होने पर इसे परीक्षा में अनुचित साधनों का प्रयोग माना जाएगा और परीक्षार्थी के विरुद्ध कार्यवाही की जाएगी, परीक्षा रद्द करने सहित ।
9. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-पत्र दिखाएँ ।
10. केन्द्र अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें ।
11. कार्यरत निरीक्षक को अपना उत्तर पत्र दिए बिना एवं उपस्थिति-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल/कक्ष नहीं छोड़ेंगे । यदि किसी परीक्षार्थी ने दूसरी बार उपस्थिति-पत्र पर हस्ताक्षर नहीं किए तो यह माना जाएगा कि उसने उत्तर पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा । **परीक्षार्थी अपने बाएँ हाथ के अँगूठे का निशान उपस्थिति-पत्र में दिए गए स्थान पर अवश्य लगाएँ ।**
12. इलेक्ट्रॉनिक/हस्तचालित परिकलक का उपयोग वर्जित है ।
13. परीक्षा-हॉल/कक्ष में आचरण के लिए परीक्षार्थी परीक्षण संस्था के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं । अनुचित साधनों के सभी मामलों का फैसला परीक्षण संस्था के नियमों एवं विनियमों के अनुसार होगा ।
14. किसी भी परिस्थिति में परीक्षा पुस्तिका और उत्तर पत्र का कोई भाग अलग न करें ।
15. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी कक्ष/हॉल छोड़ने से पूर्व उत्तर पत्र निरीक्षक को अवश्य सौंप दें ।** ***परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं ।***